సమస్యలపై పోరాడే రాకేశ్‌రెడ్డిని గెలిపించాలి

భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి

చిట్యాల (మొగుళ్లపల్లి), మే 24 : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పట్టభద్రులను కోరారు. నల్లగొండ, ఖమ్మం, వరంగల్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మొగుళ్లపల్లి మండలం రంగాపురంలో పట్టభద్రులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఐదు నెలల పాలనలోనే కాంగ్రెస్ ప్రభుత్వం విద్యుత్ నిర్వహణను ఆగం చేసిందని, నిరుద్యోగ భృతి హామీ ఇవ్వలేదని అంటున్నదని, ధాన్యానికి బోనస్ ఇవ్వడం లేదని మండిపడ్డారు. పట్టభద్రులు ఇతరులకు ఆదర్శంగా నిలిచేలా సమర్థుడైన అభ్యర్థికి ఓటెయ్యాలన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి, బ్లాక్ మెయిలర్ చింతపండు నవీన్ ప్రభుత్వాన్ని సమర్థించే వ్యక్తి అని, అందుకే ప్రశ్నించే గొంతుక బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బల్గూరి తిరుపతిరావు, గ్రామ అధ్యక్షుడు రాజు, నాయకులు లడే మహేందర్, మ్యాదరి నరేశ్, ప్రభాకర్‌గౌడ్, తక్కళ్లపల్లి రాజు, పట్టభద్రులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్య తలెత్తకుండా చూడాలి

సీజీఎం మధుసూదన్

కృష్ణకాలనీ : రేగొండ సబ్‌స్టేషన్‌ను తనిఖీ చేస్తున్న మధుసూదన్

ములుగు రూరల్/కృష్ణకాలనీ, మే 24 : జిల్లాలో విద్యుత్ సమస్య తలెత్తకుండా అధికారు లు నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఎన్‌పీడీసీఎల్ సీజీఎం మధుసూదన్ సూచించారు. శుక్రవారం ములుగులో విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. భూపాలపల్లి జిల్లా రేగొండ సబ్ స్టేషన్‌ను తనిఖీ చేసిన అనంతరం జిల్లా విద్యుత్ శాఖ కా ర్యాలయంలో అధికారులతో సమీక్షించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ వాన కాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో విద్యుత్ సరఫరాలో అంతరాయాలు లేకుండా అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడితే వెంటనే పునరుద్ధరించాలని సూచించారు. గృహ అవసరాలకు, వాణిజ్య వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్‌ను అందించేలా ప్రణాళికలు రూపొందించాలన్నారు. ముందస్తు సమాచారం లేకుండా విద్యుత్ నిలిపివేయొద్దని ఆదేశించారు. సబ్ స్టేషన్‌లోని పాత బ్రేకర్ల స్థానంలో కొత్త వాటిని ఏర్పాటు చేయాలని, భవిష్యత్‌లో నిరంతర విద్యుత్ సరఫరా కోసం లైన్లను షె డ్యూల్ ప్రకారం మెయింటెయిన్ చేయాలన్నారు.విద్యుత్ అంతరాయం ఏర్పడిన ప్రాంతాల్లో సంబంధిత అధికారులపై చ ర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో ఎస్ఈ మల్చూర్, డీఈలు నాగేశ్వర్‌రావు, సదానందం, నాగరాజు, ఎస్ఏవో దేవదాస్, ఏ డీఈలు, ఏఈలు, సబ్‌ఇంజినీర్లు తదితరులు పాల్గొన్నారు.

నిరంతర విద్యుత్ సరఫరాకు చర్యలు

భూపాలపల్లి రూరల్, మే 24 : భూపాలపల్లి జిల్లాలోని ప్రభుత్వ దవాఖానలు, వైద్య కళాశాలలకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా జరిగేలా చర్యలు తీసుకున్నామని ఎన్పీడీసీఎల్ సూపరింటెండెంట్ ఇంజినీర్ మల్చూర్ నాయక్ అన్నారు. శుక్రవారం భూపాలపల్లి పట్టణంలోని మంజూర్‌నగర్‌లోని 100 పడకల దవాఖాన, ఏరియా దవాఖానను, వైద్య కళాశాలను ఆయన సందర్శించారు. విద్యుత్ సరఫరా వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ దవాఖానలకు నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని క్షేత్ర స్థాయి సిబ్బందిని ఆదేశించినట్లు తోలిపారు. ఆయన వెంట డివిజనల్ ఇంజనీర్ నాగరాజు, ఏడీఈ శ్రీనివాసులు, విద్యుత్ సిబ్బంది ఉన్నారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

విత్తన దుకాణంలో రికార్డులను పరిశీలిస్తున్న ఏడీఏ, ఏవో

వెంకటాపూర్/వాజేడు/వెంకటాపురం (నూగూరు), మే 24 : నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని పురుగు మందులు, విత్తనాల దుకాణదారులను పోలీసు, వ్యవసాయ శాఖ అధికారులు హెచ్చరించారు. వెంకటాపూర్ మండల కేంద్రంతో పాటు లక్ష్మీదేవిపేటలోని విత్తన, ఎరువుల దుకాణాలను ఏడీఏ కే శ్రీపాల్, ఏవో కల్యాణితో కలిసి తనిఖీ చేశారు. వాజేడు, వెంకటాపురం (నూగూరు) పోలీస్ స్టేషన్లలో విత్తనాలు, పురుగు మందుల షాపుల యజమానులతో సీఐ బండారు కుమార్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి రైతుకు తప్పనిసరిగా రసీదు ఇవ్వాలని, విక్రయ వివరాలను రిజిస్టర్‌లో పొందుపర్చాలన్నారు. ఎరువులు, పురుగు మందులు, విత్తనాల దుకాణాలను సరైన పత్రాలు, లైసెన్స్‌లతో నిర్వహించాలని సూచించారు. నకిలీ విత్తనాలు అమ్మినా, కొనుగోలు చేసినా శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో ఎస్సై చావళ్ల వెంకటేశ్వర్‌రావు పాల్గొన్నారు.

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED HOSPITAL STAFF

jobs Apply Now!

★డయాలసిస్ టెక్నిషియన్స్, OT- టెక్నీషియన్స్, ఫార్మసీ బాయ్స్ మరియు GNM నర్సులు అనుభవం గలవారు కావలెను. సంప్ర: గార్డియన్ హాస్పిటల్, ములుగు 'X' రోడ్, వరంగల్. 12 to 2pm.
NTW-0383

శుభవార్త

★18 సంవత్సరాల వయసు నిండిన ప్రతి ఒక్కరికి జీవితంలో ఆర్థికంగా స్థిరపడే గొప్ప వ్యాపార అవకాశం కలదు. ఆసక్తి గలవారు వెంటనే సంప్ర॥ సెల్: 90599 62194.
NTK-311374

HOUSE FOR SALE

★WGL, కొత్తవాడ, లక్ష్మీ గార్డెన్స్ దగ్గర 182 గ.ల.E/F ఇల్లు G.F 1BHK+2BHK, 1st ఫ్లోర్ 2BHK+2BHK, 2nd Floor, 1BHK పార్కింగ్ G.F. కార్ @3 Bikes,1బోర్, WMC వాటర్. సంప్ర॥ 9490421153, 9652979107
KMM_11663

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA	WARANAGAL
9182777563	9182777556
9182777618	9182777557

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

ములుగు రూరల్ : ప్రచారం చేస్తున్న గండ్రకోట సుధీర్‌యాదవ్


ఏటూరునాగారంలో ప్రచారం చేస్తున్న నాయకులు

కృష్ణకాలనీ : పాఠశాలలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

హోరెత్తిన ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

- పట్టభద్రుల ఇంటింటికీ వెళ్లి..
- ఓట్లు అభ్యర్థించిన బీఆర్ఎస్ శ్రేణులు
- విద్యావంతుడైన రాకేశ్‌రెడ్డిని గెలిపించాలని పిలుపు

ములుగు రూరల్/ఏటూరునాగారం/కృష్ణకాలనీ/కన్నాయిగూడెం : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం ములుగు, భూ పాలపల్లి జిల్లాల్లో హోరెత్తుతున్నది. శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పట్టభద్రుల ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఉన్నత విద్యావంతుడైన రాకేశ్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. శాస న మండలిలో ప్రశ్నించే గొంతుకగా పట్టభద్రుల సమస్యల సాధన కోసం కృషి చేస్తాడని తెలిపారు. ఇందులో భాగంగా ములుగు జిల్లా కేంద్రంతో పాటు పలు గ్రామా ల్లో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు గండ్రకోట సుధీర్‌యాదవ్ ఆధ్వర్యంలో పట్టభద్రులతో సమావేశాలు నిర్వహించారు. ఆయన వెంట రాజమొగిలి, రవీందర్, రమే శ్, దేవేందర్, సంతోష్, మాచర్ల ప్రభాకర్, ద్రోణాచారి, మోరె రాజు, యువ రాజు, శ్రీను, రాజు, లింగమూర్తి, బాబు, పట్టభద్రులు ఉన్నారు. ఏటూరునాగారం మండలాధ్యక్షుడు గడదాసు సునీల్‌కుమార్ ఆధ్వర్యంలో మం డల కేంద్రంలో ప్రచారం నిర్వహించారు. ఆయన వెంట టౌన్ కమిటీ అధ్యక్షుడు ఎండీ ఖాజా పాషా, నాయకులు సప్పిడి రాంనర్సయ్య, కుమ్మరి చంద్రబాబు, వావిలాల రాంబాబు, జాడి భోజారావు, కొండాయి చిన్ని, తాళ్ల పెల్లి మోహన్, కుమార్, వావిలాల కిషోర్, వెంపెళ్లి రాజు తదితరులు పాల్గొన్నారు. భూపాలపల్లి అర్బన్ అధ్యక్షుడు కటకం జనార్దన్ పటేల్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యాలు, మాంటిస్సోరి, శ్రీచైతన్య, ఎస్ఆర్ డీజీ, బిట్స్ పాఠశాల ఉపాధ్యాయుల వద్దకు వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఆయన వెంట జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ బుర్ర రమేశ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, వడుప్సా మాజీ జిల్లా అధ్యక్షుడు నాగుల దేవేందర్ రెడ్డి, బీఆర్ఎస్ కౌన్సిలర్లు, నాయకులు, తదితరులున్నారు. కన్నాయిగూడెంలో నాయకులు కావిరి చిన్నికృష్ణ, రాజేష్, తిరుపతి, వెంకటేష్, నర్సింహారావు, సుమన్, మహేశ్, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్

ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి

గోవిందరావుపేటలో ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే కోవ లక్ష్మి, జడ్పీచైర్‌పర్సన్ బడే నాగజ్యోతి

గోవిందరావుపేట, మే 24 : అధికార కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేస్తూ పాలన సాగిస్తున్నదని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి అన్నారు. శుక్రవారం ఆమె ములుగు జడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతితో కలిసి మండలంలోని పలు గ్రామాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఐదు నెలల కాలంలో ఒక్క నోటిఫికేషన్ కూడా ఇవ్వకుండా బీఆర్ఎస్ హయాంలో ఇచ్చిన 30 వేల ఉద్యోగాలను తామే ఇచ్చినట్లుగా చెప్పుకుంటున్నదన్నారు. ప్రస్తుత పట్టభద్రుల ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి రాకేశ్‌రెడ్డి గెలుపు చారిత్రక అవసరమన్నారు. బడే నాగజ్యోతి మాట్లాడుతూ తప్పుడు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందన్నారు. విజ్ఞులైన పట్టభద్రులు అధికార పార్టీ అభ్యర్థిని ఓడించి ఉన్నత విద్యావంతుడైన రాకేశ్‌రెడ్డి గెలుపునకు సహకరించాలన్నారు. ప్రచారంలో గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పోరిక గోవింద్‌నాయక్, ఎంపీపీ సూడి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ ఆర్ శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు లకావత్ నర్సింహనాయక్, నాయకులు బొల్లం శివ, ఫక్రుద్దీన్, దేవానాయక్, హన్మంతరావు, మోహన్‌రాథోడ్, రవీందర్, మల్లేశ్‌గౌడ్, అజయ్, గురునాథ్, గాంధీ, ఇంద్రారెడ్డి, పురుషోత్తం పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌లో పాల్గొనాలి

ములుగు రూరల్, మే 24 : వచ్చే నెల 8న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌లో బ్యాంకర్లు, సంబంధిత శాఖల అధికారులు తప్పని సరిగా పాల్గొని పెండింగ్ కేసులను పరిష్కరించుకోవాలని న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కన్నయ్యలాల్ సూచించారు. శుక్రవారం ఆయన ఇన్సూరెన్స్ కంపెనీ మేనేజర్లు, చిట్‌ఫండ్ కంపెనీ యజమానులు, బ్యాంకు మేనేజర్లతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. లోక్ అదాలత్‌లో ఎంవీవోపీ, పెండింగ్ సివిల్ కేసుల పరిష్కారానికి ఆయా శాఖల అధికారులు సహకరించాలన్నారు. బ్యాంకు మేనేజర్లు పాల్గొన్నారు.

భూపాలపల్లిలో..

కృష్ణకాలనీ : లోక్ అదాలత్‌లో పెద్ద ఎత్తున కేసులు పరిష్కారమయ్యేలా కృషి చేయాలని భూపాలపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తి పీ నారాయణ బాబు పోలీసు అధికారులకు సూచించారు. జిల్లా కోర్టు ప్రాంగణంలో శుక్రవారం జిల్లాలోని పోలీసు అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. జీవితంలో చిన్నచిన్న సమస్యలతో పోలీస్‌స్టేషన్లు, కోర్టుల చుట్టూ తిరిగితే నష్టమే తప్ప లాభం ఉండదన్నారు. జిల్లా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్ రామచంద్రారావు, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్, డీఎస్పీలు సంపత్‌రావు, నారాయణ, ఎస్సైలు, సీఐలు పాల్గొన్నారు.

కరెంట్ కోతలపై ఎమ్మెల్యే ఆగ్రహం

రేగొండ, మే 24 : అప్రకటిత విద్యుత్ కోతపై ఏఈ, సిబ్బందిపై భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల కేంద్రంతో పాటు గోరికొత్తపల్లి విద్యుత్ సబ్ స్టేషన్లను శుక్రవారం ఆయన సందర్శించి, లాగ్ బుక్‌లను పరిశీలించారు. విద్యుత్ కోతలు ఎందుకు విధిస్తున్నారని, సమాచారం లాగ్ బుక్‌లో ఎందుకు రాయడం లేదందని ఏఈ, సిబ్బందిని అడగగా వారు సరైన సమాధానం చెప్పలేదు. దీంతో వారిపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేస్తూ నిరంతర విద్యుత్ అందించాలని ఆదేశించినప్పటికీ కోతలు విధిస్తూ ప్రభుత్వాన్ని బద్‌నాం చేయాలని చూస్తే చర్యలు తప్పవన్నారు. ఇప్పటికైనా అధికారులు కోతలు లేకుండా విద్యుత్ సరఫరా చేయాలన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఇప్పకాయల నర్సయ్య, మైస భిక్షపతి, గండి తిరుపతి తదితరులున్నారు.

ప్రశాంతంగా పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష

భూపాలపల్లి రూరల్/ముగులు రూరల్, మే 24 : భూపాలపల్లి, ములుగు జిల్లాలో శుక్రవారం నిర్వహించిన పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని జిల్లా కో-ఆర్డినేటర్లు డాక్టర్ శ్యాంప్రసాద్, కొప్పుమల్లేశం తెలిపారు. భూపాలపల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల పరీక్షా కేంద్రంలో 288 మంది విద్యార్థులను కేటాయించగా 260 మంది, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 240 మందికి 225, సంఘమిత్ర డిగ్రీ కళాశాలలో 264 మందికి 248, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 171 మందికి 152 మంది, అలాగే ములుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, బండారుపల్లి మోడల్ పాఠశాలలో 675 మందికి 598 మంది హాజరైనట్లు తెలిపారు.

ఎస్‌బీఐ బ్రాంచ్‌ను ఏర్పాటు చేయాలి

మంగపేట, మే 24 : మండలంలోని రాజుపేటలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్‌ను ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కావిరి బైరేశ్ కోరారు. రాజుపేటలో శుక్రవారం బాలు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజుపేట పరిసర గ్రామాలకు చెందిన ప్రజలు ఎస్‌బీఐ సేవల కోసం సుమారు 20 కిలోమీటర్ల దూరంలోని కమలాపురానికి రావడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే బ్రాంచ్‌ను ఏర్పాటు చేయాలని బ్యాంకు అధికారులను కోరారు. ఎస్ఎఫ్ఐ నాయకులు శివకేశవ, స్వామి, రవితేజ పాల్గొన్నారు.

బాధితులను పరామర్శించిన కాకులమర్రి

మంగపేట, మే 24 : మండలంలోని తిమ్మంపేటలో అనారోగ్యంతో బాధపడుతున్న రాజకుమా రి, రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ భూక్యా పవన్‌ను శుక్రవారం బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షు డు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు పరామర్శించారు. మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, ఎగ్గడి అర్జున్, నాయకులు కాకులమర్రి ప్రదీప్‌రావు, తాటి కృష్ణయ్య, లక్ష్మయ్య, రాజేందర్, సమ్మయ్య, నరేందర్, వెంకన్న, శ్రీనివాసాచారి, రతన్‌సింగ్, బాబు శ్రీహరి, గ్రామ సోషల్ మీడియా ఇన్‌చార్జి సతీశ్ తదితరులున్నారు.

ఘనంగా లక్ష్మీనర్సింహస్వామి రథోత్సవం

- సందడిగా మారిన మల్లూరు పురవీధులు
- గుట్టపై మొక్కులు చెల్లించుకున్న భక్తులు

రథోత్సవంలో దేవస్థాన సిబ్బంది

మంగపేట, మే 24 : మండలంలోని మల్లూరు హేమాచల లక్ష్మీనర్సింహస్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం రాత్రి 8 గంటలకు లక్ష్మీ నర్సింహస్వామి వారికి సతీసమేతంగా రథోత్సవం నిర్వహించారు. పూజల్లో భాగంగా యాగశాలలో ఉదయం నుంచి చదతుష్టానార్చన, దైత అమ్మవారికి తిరుమంజనం, అభిషేకం, శ్రీల క్ష్మీ సహస్రనామ పారాయణం, హవనం తదితర కార్యక్రమాలు నిర్వహించగా, భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. సాయంత్రం 7 గంటల నుంచి లక్ష్మీనర్సింహస్వామి, ఆదిలక్ష్మి, చెంచులక్ష్మి అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలకు జలాభిషేకం, తైలాభిషేకాలు జరిపించి, పల్లకిలో ఆసీనులను చేశారు. అనంతరం సన్నాయి వాయిద్యాలతో ఊరేగింపుగా రాత్రి మల్లూరుకు తీసుకొచ్చి పురవీధుల్లో ఘనంగా రథోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా రథం ముందు భక్తులు నిండు బిందెలతో నీళ్లారబోసి, కొబ్బరి కాయలు కొట్టి పూజలు చేయగా, అర్చకులు ఆశీర్వచనాలు చేశారు. రథోత్సవం సందర్భంగా రాజమండ్రి నుంచి వచ్చిన కళాకారులు వేసిన కాళికామా త, కాంతార, ఇతర వేషధారణలు, నృత్యాలు, భక్తమండలి కోలాటాలు ఆకట్టుకున్నాయి. మల్లూరు వీధుల్లో అర్ధరాత్రి వరకు రథోత్సవం జరిగింది. ఉత్సవాల్లో ఈవో మహేశ్, ఆలయ ప్రధాన అర్చకులు కైంకర్యం రాఘవాచార్యులు, ముక్కామల రాజశేఖర్ శర్మ, భద్రాచలం అర్చకులు మురళీ కృష్ణమాచార్యుల బృందం, కారంపూడి పవన్‌కుమార్ ఆచార్యులు, ఈశ్వర్‌చందుశర్మ, మురళీశర్మ, వెంకటనారాయణశర్మ, సీతారాములు, సుధీర్, మాజీ చైర్మన్లు, డైరెక్టర్లు, భక్తులు పాల్గొన్నారు. అలాగే డీఎంహెచ్‌వో అప్పయ్య బ్రహ్మోత్సవాల వద్ద కొనసాగుతున్న వైద్య శిబిరాన్ని పరిశీలించారు. అనంతరం మండల కేంద్రంలోని పీహెచ్‌సీని సందర్శించి వైద్య సిబ్బందికి సూచనలు చేశారు. ఆయన వెంట వైద్యులు నిఖిల్‌కుమార్, వైశాలి తదితరులున్నారు.

విద్యార్థులకు ట్యాబ్స్ అందజేత

భూపాలపల్లి రూరల్, మే 24 : పదో తరగతిలో 10 జీపీఏ సాధించిన పెద్దాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన ఊరుగొండ సాహిత్య, చిట్యాల కేజీబీవీకి చెందిన కొత్తూరి అంజన, గాంధీనగర్ ఎంజేపీకి చెందిన గంధం అక్షయ, ముత్యాల అభినయకు భూపాలపల్లి కలెక్టర్ భవేశ్ మిశ్రా శుక్రవారం కలెక్టరేట్‌లో ట్యాబ్స్ అందజేశారు. విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. అనంతరం కలెక్టరేట్‌లో వేయి లీటర్ల సామర్థ్యంతో ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంటును ప్రారంభించారు. అలాగే పట్టణంలోని 100 పడకల దవాఖానను ఆకస్మికంగా తనిఖీ చేసి అందుతున్న వైద్య సేవలు, సౌకర్యాలపై రోగుల బంధువులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డీఈవో రాంకుమార్, దవాఖాన సూపరింటెండెంట్ నవీన్, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్ తదితరులు ఉన్నారు.

వివాహిత ఆత్మహత్య

చిట్యాల, మే 24 : కుటుంబ కలహాలతో వివాహిత పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని బావుసింగ్‌పల్లి గ్రామ చెంచుకాలనీలో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసులు, గ్రామస్తుల కథనం ప్రకారం.. చెల్పూర్‌కు చెందిన బండి మమత (28)కు బావుసింగ్‌పల్లికి చెందిన బండి రాజకుమార్‌తో పదేళ్ల క్రితం వివాహం జరిగింది. తరచూ భార్య భర్తల మధ్య గొడవలు అవుతుండేవి. నాలుగు రోజుల క్రితం ఓ శుభకార్యానికి వెళ్లిన దంపతులు శుక్రవారం తిరిగి వస్తున్న క్రమంలో మార్గమధ్యంలో గొడవ పెట్టుకున్నారు. దీంతో మనస్థాపం చెందిన మమత ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగి ఆ విషయాన్ని తన కూతురుకు తెలపడంతో ఆమె తండ్రి రాజ్‌కుమార్‌కు చెప్పింది. అతను ఇంటికి వచ్చేసరికే మమత మృతి చెందింది. కాగా మృతురాలి తల్లి లలిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రావణ్ కుమార్ వివరించారు.

పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకున్న ఉద్యోగులు

భూపాలపల్లి రూరల్, మే 24 : ఖమ్మం, వరంగల్, నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉపఎన్నికల్లో భాగంగా భూపాలపల్లి జిల్లాలో విధులు కేటాయించిన 97 మందిలో 96 మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటుహక్కును వినియోగించుకున్నట్లు కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. శుక్రవారం పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ ప్రక్రియ ముగిసిన తర్వాత పోస్టల్ బ్యాలెట్‌ను అత్యంత భద్రత మధ్య ఈవీఎం, వీవీ ప్యాట్ల గోదాంలో భద్రపర్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి, డీపీ వో నారాయణరావు పాల్గొన్నారు.

గ్రామ స్థాయి పర్యటన ఉపయోగకరం

- ఉద్యోగ జీవితంలో రాణించాలి
- ఏఎస్‌వోలతో భూపాలపల్లి కలెక్టర్ భవేశ్ మిశ్రా

అసిస్టెంట్ సెక్షన్ అధికారుల బృందంతో కలెక్టర్ భవేశ్ మిశ్రా

భూపాలపల్లి రూరల్, మే 24 : గ్రామస్థాయి పర్యటన ఉద్యోగ జీవితానికి ఎంతో ఉపయోగపడుతుందని భూపాలపల్లి కలెక్టర్ భవేశ్ మిశ్రా తెలిపారు. జిల్లాలో ఐదు రోజుల పర్యటన కోసం వచ్చిన కేంద్ర అసిస్టెంట్ సెక్షన్ అధికారుల (ఏఎస్‌వో) బృందం భూపాలపల్లి మండలం గొర్లవేడు, కాటారంలోని గంగారం, గణపురంలోని చెల్పూర్, మహాదేవ్‌పూర్‌లోని కాళేశ్వరం, రేగొండలోని కొడవటంచ గ్రామాల్లో పర్యటించి అక్కడి స్థితిగతులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాల అమలుపై అధ్యయనం చేసింది. శుక్రవారంతో వారి పర్యటన ముగిసిన నేపథ్యంలో శుక్రవారం కలెక్టరేట్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లో పర్యటించి ప్రజల స్థితిగతులు, ప్రభుత్వ పథకాలపై అవగాహన పెంపొందించుకోవడం సంతోషకరమన్నారు. ఉద్యోగ జీవితంలో రాణించి ప్రజల మన్నలను పొందాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఐదు రోజుల పర్యటన ఎంతో సంతృప్తినిచ్చిందని బృందం సభ్యులు తెలిపారు. సమావేశంలో డీపీవో నారాయణ రావు, డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల విభాగం ప్రోగ్రాం మేనేజర్ కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

12 వరకు పనులను పూర్తి చేయాలి

వచ్చే నెల 12న పాఠశాలల పునః ప్రారంభం కానున్నాయని, ఆలోగా మరమ్మతు పనులు పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా 420 పాఠశాలల్లో పనులు చేపట్టినట్లు ఆయన తెలిపారు. శుక్రవారం కలెక్టట్‌లో అమ్మ ఆదర్శ పాఠశాల్లో కొనసాగుతున్న పనుల పురోగతిపై విద్యా, మండల ప్రత్యేకాధికారులు, ఎంపీడీవోలు, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజినీరింగ్ అధికారులు, ఏపీఎంలతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్లు ఖచ్చితంగా నిర్మించాలనారు. ప్రతి పాఠశాలలో మిషన్ భగీరథ నీటి కనెక్షన్ కోస మూడు రోజుల్లో ప్రతిపాదనలు అందించాలని, పాఠశాల్లో కొనసాగుతున్న పనులకు సంబంధించిన మెటీరియల్, లేబర్, ఇతరత్రా ఖర్చులు చెక్కు ద్వారా అందించాలన్నారు. ఎంపీడీవోలు క్షేత్ర స్థాయిలో పాఠశాలలను తనిఖీ చేయాలని కలెక్టర్ సూచించారు. అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డీఈవో రాంకుమార్, డీఆర్డీవో నరేశ